# యవ్వనస్తుల ప్రపంచం

నవంబర్ 2023

లోకములోని ప్రజలు
పక్షపాతము చూపవచ్చును....
కాని నిన్ను సృష్టించిన

# దేవుడు

## పక్షపాతములేనివాడు!



## ప్రియమైన యవ్వనస్థులకు
## నా యొక్క ప్రియమైన క్రిస్మస్ శుభాకాంక్షలు!!

మీరు అంత్యకాల ఉజ్జీవముకొరకు దేవుని ద్వారా ఎన్నుకొనబడినవారు! గడచిన 1985వ సంవత్సరము మొదలుకొని యవ్వనస్థుల మధ్యలో పలురకాలైనటువంటి పరిచర్యలను చేయుటకు కృపననుగ్రహించిన దేవుని స్తోత్రములను చెల్లించుచున్నాము.

ఈ పరిచర్యను పలురకాలుగా ప్రేమించి. ఆదరించి, సహకరించుచున్న హృదయములకు, ప్రార్థన బృందపు సభ్యులకు, సేవకులకు, లిఖితులకు, తర్జుమాచేయువారికి, చదువరులకు యేసు విడిపించుచున్నాడు పరిచర్య ద్వారా మా యొక్క క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేయుచున్నాము.



ఈ యొక్క క్రిస్మస్ రోజులలో మన యేసయ్య వలే పక్షపాతము లేనివారి వలె అందరిని ప్రేమించి ప్రేమను పంచుకొందాము. మీరు ఎటువంటి వేర్పాటువాదము లేకుండా అందరిని ప్రేమించునప్పుడు దేవుడు సంతోషించును. యవ్వనస్థులైన మీరు యేసయ్య వలె పక్షపాతము లేకుండా ప్రేమను తెలియజేసి విస్తారమైన యవ్వనస్థులను సంపాదించండి!

ప్రేమతో
మోహన్ సి. లాజరస్



# బంగారుమయమైన నిమిషములు...

ప్రియమైన యవ్వన సాధకులకు నాయొక్క శుభములు. ప్రతిరోజు ప్రతి నిమిషము మీ యొక్క లక్ష్యముకొరకు కఠిణముగా శ్రమించుచున్నారు అని పూర్తిగా నమ్ముచున్నాను. ఈ లోకములో మనము జీవించే ప్రతి నిమిషము మనము సాధించుటకు ఇవ్వబడినటువంటి నిమిషములు. ఆ యొక్క బంగారు నిమిషములను సాధన బరిగా మార్చునట్లుగా, మిమ్ములను ఉత్సాహపరచునట్లుగా ఒక సాధకుని జీవితము మీ కొరకు.

తేజస్విన్ సర్కార్ ఢిల్లీలో జన్మించారు. తనయొక్క చిన్ననాటి నుండే క్రికెట్ మీద ఉన్నటువంటి ఎక్కువ మక్కువ చేత దానిపైన ఎక్కువ శ్రద్ధ చూపెట్టుటకు ప్రారంభించారు. కాని, తేజస్విన్ చూసిన పాఠశాల శారీరక వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతని యొద్ద ఇంకొక ప్రతిభను గుర్తించి తేజస్విన్ వద్ద, ఇక మీదట క్రికెట్ మీద శ్రద్ధ చూపెట్టుటకంటే హైజంప్ మీద ఎక్కువ శ్రద్ధ చూపెట్ట వలెనని సలహాను ఇచ్చి హైజంపులో శిక్షణ తీసుకొనుటకు అతనిని ప్రోత్సహించారు.

పాఠశాల శారీరక వ్యాయమ ఉపాధ్యాయుల ప్రోత్సాహము తేజస్విన్ యొక్క జీవితమును మార్చినది. హై జంపులో సాధించవలెనన్నటువంటి ధృడసంకల్పమును ఆయనకు ఇచ్చినది. ఈ పరిస్థితిలో తేజస్విన్ 14వ వయస్సులో ఆయన యొక్క తండ్రిగారు రక్తములో కాన్సర్ రోగముచేత మరణించారు. తండ్రిగారి యొక్క మరణము ఆయనపై మిక్కిలి ప్రభావము చూపినది. మరణించే స్థాయిలో ఉన్న తండ్రిగారి వద్ద ఖచ్చితముగా క్రీడలో సాధిస్తానని ప్రమాణము చేసారు. ప్రమాణము చేసినది మాత్రమే కాదు దానికొరకు శ్రమించుటకు ప్రారంభించారు.

2013లో ఢిల్లీ రాష్ట్రస్థాయి తడకల చాంపియన్ షిప్ పందెములో తేజస్విన్ పాల్గొని రజత పథకమును పొందుకొన్నారు. తనయొక్క ప్రతి క్షణమును బంగారు నిమిషములుగా మార్చుకొని సాధన ప్రయాణమును ప్రారంభించారు.

2015వ సంవత్సరము అప్పియాలో జరిగిన కామన్ వెల్త్ యవ్వనస్థుల ఆటల పోటీలో బంగారు పథకమును సాధించారు. 2016వ సంవత్సరము గౌహతీలో జరిగిన ఉత్తర ఆసియా ఆటల పోటీలో వెండి పథకమును సాధించారు. గోల్డ్ గోస్ట్లో జరిగిన 2018 జరిగిన కామన్ వెల్త్ ఆటల పోటీలో ఆరవ స్థానమును సాధించి అందరి దృష్టిని తిప్పుకున్నారు. నేడు యవ్వన సాధకునిగా అభివృద్ధి చెందుచున్నాడు.

**దీనిని చదువుచున్న యవ్వన సాధకులారా! జన్మించినప్పుడే సాధకునిగా జన్మించలేదు. ఆయన కోరిక, పట్టువదలని ప్రయత్నము ఆయనను విజయము కలిగిన హై జంప్ వీరునిగా మార్చినది. లోకములో జన్మించిన ఎవరు కూడా సాధకులుగా జన్మించుటలేదు. ఎదుగునప్పుడు సాధించవలెనన్నటువంటి కోరిక ధృఢముగా ఉండినట్లయితే ఖచ్చితముగా ప్రపంచము చూసి ఆశ్చర్యపడుతుంది సాధకులుగా మారుటకు అవుతుంది. ఒకటి రెండు సార్లు ఓటమిని చూసినవెంటనే నా వల్ల సాధించుటకు కాదు అని తొందరపడవద్దు. కఠిణముగా శ్రమించండి, ఏ సమయమునందైన మీరు సాధకులుగా మారవచ్చును. సాధించుటకు ప్రేరేపించే బంగారు నిమిషములు మీ చేతిలోనే!!!**

## ప్రధాన ద్వారము

# పక్షపాతము లేనివాడు

ప్రియమైన యవ్వహృదయములకు ప్రియమైన శుభములు!

తనయొక్క ఎనిమిది పిల్లలలో ఏడుమందిని శ్రేష్టమైన స్థానములో, శ్రేష్టమైన ఉద్యోగములో ఉంచి సంతోషపడిన తండ్రి, తనయొక్క కనిష్ట కుమారుడిమీద ప్రేమ, శ్రద్ధ చూపించకుండా, వాడికి ఇది మాత్రమే తెలుసును, దీనికి మాత్రమే వీడు ఉపయోగపడుతాడు అని తలంచి తృణీకరించాడు. తన యొక్క సహోదరులకు దొరికే విలువ, మర్యాద మరియు ప్రేమ స్థాయిలో కొంచెము కూడా తనకు దొరకకపోయిన సొమ్మసిల్లి పోకుండా, తనను ఎటువంటి పక్షపాతములేకుండా ప్రేమించుటకు దేవుడు ఒకరు ఉన్నారు అన్నదానిని తెలుసుకొని ఆ కనిష్ట (ఎనిమిదవ) కుమారుడు సంపూర్తిగా ప్రభువునే ఆనుకొని యున్నాడు. లోక పరమైన తండ్రియొక్క ప్రేమ పక్షపాతము కలది అని ఎరిగి వాడు, దేవునిని గట్టిగా పట్టుకొని, ఆయన మీద గల హద్దులేని విశ్వాసముద్వారాను ప్రేమద్వారాను, దేవుడు అతనికి తోడున్నాడు అన్నటువంటి విశ్వాసముతో ఒంటరితనములో ఎల్లప్పుడు ఆయనలో సంతోషించి ఆయనను స్తుతించి సంతోషపడ్డాడు. అందువలన తృణీకరించబడిన అతనిని దేవుడు శ్రేష్టముగా హెచ్చించి గ్రహించలేని స్థాయిలో ఆశీర్వదించారు. అతడే మన కీర్తనకారుడైనటువంటి దావీదు.

లోక పక్షపాతము నిన్ను కరిగిపోయి, విరిగిపోజేయును. కాని నిన్ను నిజముగా ప్రేమించి, నీ కొరకు ప్రాణములను అర్పించిన దేవునివద్ద ఎటువంటి పక్షపాతము లేదు. కారణము, ఆయన నిన్ను సృష్టించినప్పుడే నిన్ను హెచ్చించుటకు చిత్తముతో ఉన్నారు. మనిషి యొక్క పక్షపాతము ఎల్లప్పుడు, దేవుడు నీకు ఉంచి యున్న ఆశీర్వాదమును లాగివేయుటకు కుదరదు.

**యవ్వనస్థుడా, లోక ప్రేమలో నిశ్చయముగా పక్షపాతము కలదు కాని నిన్ను సృష్టించిన దేవుని వద్ద ఎటువంటి పక్షపాతములేదు, దావీదుకు ఇంటిలోను పక్షపాతము చూపారు. సింహాసనమును పొందుకొనకూడదని సౌలు కూడా ఈర్ష్యతో ప్రాణములు పోవునంతగా తరిమాడు.**

నీవు దేవునికొరకు దృఢసంకల్పముతో లేచునప్పుడు పరిచర్యబాటలో నిన్ను అదుపుచేయుటకు, అడ్డుపరచుటకు ప్రజలయొక్క పక్షపాతము కక్ష్య తలంపు నిన్ను తరిమినను బెదరకుండా ముందుకెళ్ళు! కారణము నిన్ను ఉజీవములో ఉపయోగించుటకు చిత్తము కలిగిన యేసు ప్రేమతో నిన్ను బలపరచి ఉపయోగించును!

క్రీస్తు పరిచర్యలో
అవినాష్



சாட்சி தொகுப்பு: பெனிட்டா



# ఆహ్వానము నిర్లక్ష్యము లక్ష్యము

ఈ నెల, అశ్వినీ అనబడే సహోదరిని దేవుడు ఎలా మార్చి రూపింపజేసి ఆయన యొక్క పరిచర్యను చేయుటకు ఆహ్వానించారు అని వారియొక్క సాక్ష్యమును వారే మనతో పంచుకొనుచున్నారు. రండి విందాం.

మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నేను ధర్మపురి జిల్లాలో ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించి, కర్నాటక రాష్ట్రమునందు పెరిగి అక్కడే నాయొక్క పాఠశాల చదువును ముగించాను. నా యొక్క తండ్రిగారు శ్రీ. మధు మరియు తల్లిగారు శ్రీమతి. సుమతి గారు. నాకు అశోగన్ అనబడే ఒక అన్నగారు ఉన్నారు. ఆయన BE చదివి ఒక కంపెనీలో ఉద్యోగము చేయుచున్నారు.

సూపర్... అందమైన కుటుంబము..! మీ యొక్క పాఠశాల చదువును గురించి చెప్పండి!



నేను 10వ తరగతి వరకు చదువులో అంత పెద్దగా శ్రద్ధలేదు. అంతవరకు నేను ఎటువంటి లక్ష్యముతోను చదువలేదు. 11వ తరగతి చదివేటప్పుడు మాత్రమే నాకు చదువు మీద మిక్కిలి శ్రద్ధ కలిగి ఒక లక్ష్యముతో చదువుటకు ప్రారంభించాను. Pharm D, 6 సంవత్సరాల కోర్సు చదువవలెను అనునది నాయొక్క కలగా ఉండేది.

సరి... మీరు మీయొక్క లక్ష్యమైనటువంటి Pharm D చదువును చదివి మీయొక్క లక్ష్యమును చేరుకొన్నారా?

చెబుతాను... నేను 12వ తరగతి చదివేటప్పుడు ప్రభువు నన్ను పరిచర్యకు పిలిచారు. కాని నేను దానిని తృణీకరించాను. ఎందుకనగా Doctor of Pharmacy గా మారవలెను అనునదే నా యొక్క లక్ష్యముగా ఉన్నందువలన నాకు పరిచర్యకు వచ్చుటకు ఇష్టములేదు. నా యొక్క తల్లిదండ్రులు దానిని కోరుకొనలేదు. చదువును దీక్షతో చదువుటను కొనసాగించి ముగించి 12వ తరగతి పరీక్ష వ్రాసి 'ఎలాగైన మంచి మార్కులు వస్తుంది, నా యొక్క లక్ష్యమును నెరవేర్చుకొనవలెను' అన్నటువంటి కలతో పరీక్ష ఫలితాన్ని ఎదురుచూస్తున్నాను.

మీరు ఎదురుచూస్తున్నట్లుగా పరీక్ష ఫలితము వచ్చిందా? మీరు కోరుకున్న course చదివారా?

నా యొక్క 12వ తరగతి ప్రధాన పరీక్ష ఫలితముకొరకు నేను ఎదురుచూస్తున్నాను. ఫలితాలు వచ్చేరోజున అరుణోదయమున 5 గంటలకు "ఈ ఫలితాలలో నీవు ఓటమిని



పొందినట్లయితే ఏమి చేస్తావు?" అని ఒక శబ్దము 3 సార్లు వినబడింది. ఆ శబ్దము వినినవెంటనే నాలో ఒక భయము కలిగింది. నేను దానిని లెక్కచేయకుండా నమ్మకముతో, "గుఱ్ఱము యుద్ధమునకు సిద్ధ పరచబడును జయము ప్రభువు ద్వారా కలుగును" అనే లేఖన వాక్యమును చెప్పి ప్రార్థించాను. ఎందుకనగా నేను మిక్కిలి కష్టపడి చదివి పరీక్ష వ్రాసియున్నాను. దాని వల్ల నేను మిక్కిలి నమ్మకముతో ఉన్నాను. సాయంకాలము పరీక్షా ఫలితములు వచ్చినప్పుడు నేను గణిత పాఠములో ఫెయిల్ అయ్యాను. ఆ యొక్క ఏమార్పును నావల్ల అంగీకరించలేకపోయాను, ఎందుకనగా Mathematics నాయొక్క favourite subject. నా యొక్క తల్లిదండ్రులు నన్ను ప్రోత్సహించి ఆ యొక్క పాఠమును మరల వ్రాయమని చెప్పారు. రెండవసారి వ్రాసినప్పటికి కూడా ఓటమిని చవిచూసాను.

అచ్చచ్చో... ఓటమిని చవిచూసినప్పుడు మీ యొక్క మనస్సులో ఎలా ఉనింది?

మరల మరల ఓటమిని చూసినప్పుడు దేవుడే లేడు అన్నటువంటి నిర్ణయాన్నికి వచ్చాను. 'నేను దీక్షతో ప్రయత్నించి కూడా నాకు విజయము కలుగలేదు' అని మిక్కిల సొమ్మసిల్లి పోయాను. "నీవు అందరివద్దను యేసు ఏమి అడిగినను చేస్తారు అని చెబుతావు! ఇప్పుడు నీ యేసు ఎక్కడ" అని నా యొక్క చెలికత్తెలు నన్ను వెకిరింతలు చేయుటకు ప్రారంభించారు. దీనిని వినే కొద్ది నాకు ప్రభువు మీద ఇంక ద్వేషము కలుగుటకు ప్రారంభమయ్యింది. దేవుడే లేదు అని చెప్పి నా యొక్క ఇష్టానుసారముగా జీవించుటకు ప్రారంభించాను. ఆ సమయములో సామాజిక మాధ్యమాలను ఎక్కువగా ఉపయోగించుటకు ప్రారంభించాను. నా సమయమునంతా దానిలో వెచ్చించాను. 8 నెలలుగా Social Media మాత్రమే నా యొక్క జీవితము అని ప్రభువును వదిలి దూరముగా ఉన్నాను.


సరే... దాని తరువాత ఎప్పుడు, ఎలా ప్రభువువద్దకు వచ్చారు?

నాకు అరుణోదయమున 3 గంటలకు లేచి ప్రార్థించే అలవాటు ఉండేది. కాని ఈ 8 నెలలు నేను ప్రార్థించకుండా ఉన్నాను. 8 నెలలకు తరువాత ఉదయమున మొబైల్ చూస్తున్నప్పుడు, "మోకరిల్లి ప్రార్థించు" అనబడే శబ్దము విని, నేను వెంటనే మోకరిల్లి, ప్రార్థించుటకు ప్రారంభించ్చాను. అందులో యేసుని సిలువ రూపమును చూసాను. దానిని చూసిన తరువాత, నా హృదయము మిక్కిలి వేదన పడింది. సిలువ రూపమును చూస్తున్నప్పుడే, "నీ కొరకు నేను అన్నింటిని సహించాను, నీవు ఈ లోకములో చదువు కొరకు నన్ను వద్దు అని చెబుతున్నావా?" అని నన్ను చూసి అడిగారు. వెంటనే నేను నా తప్పును గ్రహించి ఏడ్చి ప్రార్థించి నన్ను అప్పగించుకున్నాను. యేసు నాతో మాట్లాడుటకు ప్రారంభించారు. "నీవు ఈ యవ్వన ప్రాయములో నన్ను ఎరిగియున్నావు. కాని నీ వలె ఉన్నటువంటి యవ్వనస్థులు బానిసత్వములో, పాపములో చిక్కుకొనియున్నారు. వారికి సువార్తను ప్రకటిస్తావా?" అని అడిగినవెంటనే నా జీవితమును పూర్తిగా సేవకు అప్పగించుకున్నాను.



### సరే... పరిచర్యకు అప్పగించుకొన్న తరువాత మీ జీవితములో జరిగినది ఏమిటి?

నన్ను నేను సేవకొరకు అప్పగించుకొనిన తరువాత, “క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరువైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలన ఎడబాపునా? మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టిపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను”. (రోమా 8:35,38,39) అనబడే వాక్యమును జ్ఞాపకపరచారు. వెంటనే నేను ‘నా జీవితములో ఓటమి వచ్చినను, మరణము సంభవించినను నేను మిమ్మును వదిలి ఎడబాయను ప్రభువా’ అని అప్పగించుకొన్నాను. 2 నెలలకు తరువాత పరీక్షను వ్రాసాను. దానిలో కూడా నేను గణితములో ఓటమిని చూసాను. ప్రభువు వద్ద, యేసయ్యా ఎందుకు నాకు ఈ ఓటమి? నన్ను నేను పూర్తిగా మీకు అప్పగించుకునాను అని అడిగాను. ప్రభువు వెంటనే నా వద్ద, ‘నీవు ఏమి అప్పగించుకున్నావు? ఓటమి వచ్చినను మరణము వచ్చినను నన్ను వదిలి ఎడబాయనను అప్పగించుకున్నావు కదా, అని అడిగారు. దానికి తరువాత నేను ప్రభువు వద్దకు వచ్చి ప్రశ్నలు వేయలేదు. తరువాత 3 నెలలో ఒక మోసకరమైన రోగము వచ్చి కాయిలా పడ్డాను. ఏమి వ్యాది అని వైద్యుల వల్ల కనిపెట్టలేక పొయిన పరిస్థితి. 6 నెలలు చికిత్సలో ఉన్నాను. చివరిగా వైద్యులు “మెదడులో టీబీ వ్యాధి సోకియున్నది, లక్షలో ఒక్కరికి మాత్రమే ఈ వ్యాధి సోకును, చివరి దశ మా వల్ల కాపాడుటకు కుదరదు” అని చెప్పి 48 గంటల సేపు గడువును ఇచ్చారు. ఆ సమయములో నా తల్లిదండ్రులు మా కుమార్తె ప్రాణముతో ఎక్కడున్నను సరే అని చెప్పి నేను ICUలో ఉన్నప్పుడు నన్ను అప్పగించి ప్రార్థించారు. అంతకు ముందు వరకు నా తల్లిదండ్రులు “ఆడ పిల్లను ఎలా సేవకు పంపడము, భద్రత లేదు” అని చాలా కారణములను చెప్పి నన్ను పరిచర్యకు పంపలేదు. ప్రభువు ప్రార్థనను విని నన్ను సంపూర్ణముగా స్వస్థపరచి, నాకు ఇంకొక జీవితమును ప్రసాదించారు. దానికి తరువాత నేటి వరకు ఆ రోగమునకు నేను చికిత్స తీసుకొనలేదు.



### దేవునికే మహిమ...! మరొక జీవితమును ప్రసాదించిన ప్రభువు మీరు ఏమి చేయుటకు ప్రారంభించారు?

నేను ప్రార్థించాను.... ప్రభువు బైబిల్ కళాశాలలో చదువుటకు మార్గమును చూపారు. దాని ప్రకారము బైబిల్ కళాశాలను చదివాను. చదువుచున్నప్పుడే సంపూర్ణ సమయ పరిచర్య కొరకు ఆహ్వానించబడి ప్రస్తుతము సంపూర్ణ సమయముగా పరిచర్య చేయుచు వచ్చుచున్నాను.

### యవ్వనస్థులకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

యవ్వన వయస్సులో నీ సృష్టికర్తను గుర్తుచేసుకో అని లేఖనము చెప్పుచున్నది. యవ్వనస్థులైనటువంటి మనము యేసయ్యను మనయొక్క స్నేహితునిగా చేసుకొని ప్రయాణించునప్పుడు మనయొక్క ఓటములు, వ్యాధులు, అవమానములు వచ్చును. వాటికి వెనుతిరుగకుండా వాటిని ఎదుర్కొనుటకు ప్రభువు వద్ద కృపను అడగండి. పరిశుద్ధాత్ముడు మిమ్మును నడిపించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! ఈ లోక లక్ష్యమువైపు పరుగెడుతున్న సహోదరి అశ్వినీగారిని ప్రభువు తమయొక్క శ్రేష్టమైన సేవను చేయుటకు ఆహ్వానించి వారి కొరకు ఆయన ఏర్పరచియున్న ఉన్నతమైన లక్ష్యము వైపు పరుగెత్తునట్లు చేసియున్నారు. “నా తలంపులు మీ తలంపులవంటివి కావు” అని ప్రభువు చెప్పుచున్నారు. అందువల్లనే దేవుడు కొంతమందిని విరిచి రూపించి ఉపయోగించుచున్నారు. నేడు మీరు కూడ యేసయ్య యొక్క ఆహ్వానమును నిర్లక్ష్యము చేయుచున్నారా? మీ యొక్క స్వంత చిత్తముచొప్పున చేయుటకు ప్రయాస పడుచున్నారా? మారుమనస్సు పొంది యేసయ్య శబ్దమునకు చెవియొగ్గి, ఆయన చిత్తమును చేయుటకు మిమ్మును అప్పగించుకొనండి.**






# చాచిన హస్తము?

**నేను ఒక హాస్టలులో ఉంటూ తొమ్మిదవ తరగతి చదువుచున్నాను. నా తల్లిదండ్రులు గడచిన కరోనా రోగము ప్రబలిన సమయములో ప్రభావమునకు లోనై మరణించారు. మా బందువులలో ఒకరు నన్ను నా చెల్లెలిని ఒక క్రైస్తవ హాస్టలులో చేర్పించారు. నా తల్లిదండ్రులు ఉన్నప్పుడు అన్ని సంవత్సరములు క్రిస్మస్ రోజున ఆలయమునకు వెళ్లి వచ్చేవారము. ఆ తరువాత మా స్థితికి తగినట్లుగా 5 మంది చిన్నపిల్లలకు, ఆహారము, వస్త్రము, కేక్ అని తీసుకొని వెళ్లి వారితో క్రిస్మస్ రోజును గడిపేవారము. కాని ఈ సంవత్సరము నాకే ఆ పరిస్థితి వచ్చింది అని మిక్కిలి కష్టపడుచున్నాను. ఒక కంపెనీని ప్రారంభించి అనేకులకు, ఉద్యోగ అవకాశములను ఇచ్చి వారియొక్క జీవనశైలిని అభివృద్ధిచేయవలెను అనునది నా యొక్క కల. అన్ని సంవత్సరములు ఎప్పుడు క్రిస్మస్ వచ్చునా అని ఎదురుచూసే వారము. కాని ఈ సంవత్సరము ఎందుకు క్రిస్మస్ వచ్చుచున్నది తలంచుచున్నాము. అదిమాత్రమే కాకుండా క్రిస్మస్ రోజున ఆలయమునకు వెళ్లుటకు అవుతుందా అన్నటువంటి ప్రశ్నతో ఉన్నాను. నాకు సహాయము చేస్తారా? - జెనీ, ముంబయ్.**

ప్రియమైన చెల్లి జెనీ! మీ జీవితములో వేదనకరమైన పరిస్థితిలో, కోల్పోవుట అన్నింటిని బాగా అర్థము చేసుకొనుటకు వీలగుచున్నది. కన్నవారిని కోల్పోయి ఒక పెద్ద ప్రశ్నార్థకముతో మీరు ఉండుట ఒక మిక్కిలి వేదనకరమైన విషయము. ఆదరణ లేని అనేకులకు ఆదరణ ప్రేమ చూపించిన మీరు, ఇప్పుడు మీకు ఎవరైన ఆదరణ కలిగిస్తారా అని ఎదురుచూచుట అర్థమగుచున్నది.

పండుగరోజులలో పేదవారిని జ్ఞాపకముంచుకొని. వారికి మీయొక్క ప్రేమను, వస్తువులను పంచిన మీకు నేడు ఎవరైన సహాయము చేస్తారా అన్నటువంటి పరిస్థితి కలిగినదానిని గురించి మిక్కిలి వేదనకరముగానే ఉన్నది.

జెనీ, ఎప్పుడైతే మనము తండ్రినో లేక తల్లినో కోల్పోతామో, అప్పుడు యేసు మనయొక్క తల్లిగాను, తండ్రిగాను బాధ్యత తీసుకొని ఆ బాధ్యతను చేయుటకు ప్రారంభించును. మీ యొక్క జీవితములో తల్లి, తండ్రి ఇద్దరిని కోల్పోయిన మీకు, దేవుడే అన్నింటిని బాధ్యత వహించి నడిపించును అనుటలో ఎటువంటి సందేహము లేదు.



కాబట్టి జెనీ, మీరు సొమ్మసిల్లి పోవద్దు, నా పరిస్థితి ఇలా మారిపోయినదే అని సడలించబడవద్దు. నమ్మకములేనివారి జీవితములో నమ్మకము కలిగించుట కొరకే యేసు లోకమునకు వచ్చారు. నా జీవితము శూన్యమైపోయినదే, ఇక నా జీవితములో వెలుగు లేదు, మంచిది లేదు అని విరిగి పోయిన మీ జీవితములో వెలుగు కలిగించుటకు యేసు ఉన్నారు.


యేసయ్యను మీరు గట్టిగా పట్టుకొన్నట్లయితే, ఆయన మీ యొక్క నమ్మకము లేని జీవితమును మార్చగలరు. మీ నలిగిపోయిన జీవితమును మరలా మధురముగా మార్చుటకు అవుతుంది.

ఈ పరిస్థితిలోను మీరు ప్రయాణమును కొనసాగించుటకు దేవుడు సహాయము చేయును. మీ యొక్క ఇద్దరి జీవితములను యేసయ్య హెచ్చించును. వేరొకరికి సహాయము చేసిన నేనే, చేతులు చాచి నిలబడుచున్నాను అని విచ్చిన్నము కావద్దు. చాచి నిలబడిన చేతులు, మరల ఇచ్చే చేతులుగా మార్చుటకు యేసయ్య వల్ల అవుతుంది.

మీ లాగ ఒక యవ్వన సహోదరి సర్వసంపదలతో జీవించి, మరల తల్లిదండ్రులను కోల్పోయి, హాస్టలులో చదివి ముగించి, ఒక సంస్థను స్థాపించి, నేడు సాధకులుగా అభివృద్ధి పొందుచున్నారు. ఆమె సొమ్మసిల్లి పోకుండా, వారికి హాస్టలులో దొరికిన యేసయ్య యొక్క మంచి బోధనలను విని, విశ్వసించి, యేసు నాకు తోడుగా ఉండును అని సొమ్మసిల్లునుంచి బయటికి వచ్చి సాధించి చూపించవలెనని నమ్మకముతో పనిచేసారు.

జెనీ, మీరు కూడా అదే విశ్వాసమును ఉపయోగించి, బాగా చదివి ముగించుటకు మీ యొక్క కలయైనటువంటి కంపెనీని స్థాపించి అనేకులయొక్క జీవితములను బాగుచేయుటకు యేసు మీకు సహాయము చేయుటకు అవుతుంది.

ఇప్పుడు మీరు సొమ్మసిల్లి పోయి, మూలకు కూర్చొనబోవుచున్నారా? లేదా మరల లేచి, విశ్వాసములో బలపరచబడి, యేసయ్య యొక్క కృపతో మీ యొక్క కలను నిజము చేయుటకు పనిచేయుటను కొనసాగించబోవుచున్నారా?




- మీరు ఉన్నటువంటి ఆ యొక్క క్రైస్తవ హాస్టలులో, ప్రార్థనను కొనసాగించి, విశ్వాసముతోను చదువుటకు ప్రయత్నించండి.

- సొమ్మసిల్లుట వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొనుటకు చాలా సాక్ష్యములను వినుటకు ప్రయత్నించండి. పరిశుద్ధగ్రంథమును చదువుటకు ప్రారంభించండి. మీ యొక్క విశ్వాసము బలపడును, ఒక క్రొత్త నమ్మకము కలుగును.

- ప్రతివారము తప్పకుండా ఆలయమునకు పోవలెను అని నిర్ణయించుకొనండి.

- 'నాకు ఎందుకు ఇలా జరిగింది' అని తోచునప్పుడు. యేసయ్య నన్ను ప్రేమించుచున్నాడు. నా జీవితములో ఎప్పటికి తప్పు చేయడు. నా చెయ్యి విడువడు అని ప్రతిసారి చెప్పి మిమ్మల్ని మీరే బలపరచుకొనవలెను.

- 'నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.' (ఫిలిప్పీ. 4:13) అని చెప్పినట్లు నమ్మకముతో అమలుచేయండి!

**జెనీ మీకు నా యొక్క ప్రియమైన క్రిస్మస్ శుభాకాంక్షలు!**



# దేవుడు పక్షపాతము లేనివారు!

లోకములో జీవించే ప్రజలలో కొందరు భవనము వంటి ఇళ్లలోను, కొందరు గుడిసెలోను, చాలామంది సాదారణమైనటువంటి ఇళ్లలోను నివసించుచున్నారు. ఇందులో గొప్పవారు, తగ్గించబడిన, ధనికులు, పేదవారు, జ్ఞానులు, మూర్ఖులు, దుర్మార్గులు, సత్క్రియలుచేయువారు అని వీరి యొక్క జీవిత శైలీ, జీవితపు విలువలు వేరుపడి ఉండినను వీరందరు ఈ భూమి మీద పుట్టి, జీవించి ఈ లోకమును వదిలి అందరు ఒకరోజు వదిలి వెళ్లవలసినది దేవుని యొక్క నీతి. కాని ప్రభువు వీరందరి మీద "…. తన సూర్యును ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు" (మత్తయి 5:45) అనునది చూచునప్పుడు పక్షపాతములేని ప్రభువు యొక్క ప్రేమ బయలుపరచబడుచున్నది.



దేవుడైన యేసు క్రీస్తు ఒక ప్రత్యేకించిన జాతి కొరకో లేదా ప్రత్యేకంగా మతమును స్థాపించుటకొరకో ఈ భూమికి వచ్చి జన్మించలేదు. ఈ భూమి మీద పాపము చేసి తన జీవితమును చెరిపివేసి కొనిన ప్రతి ఒక్క మనిషిని రక్షించుటకు ఆయన భూమిమీద మనిషిగా వచ్చి జన్మించారు. ఒక రాజు యొక్క హృదయములో తీరని సందేహము ఒకటి ఉన్నింది. అది ఏమనగా, మనిషిని కాపాడుట కొరకు యేసు ఎందుకు రావలెను? ఆయన సర్వము సృష్టించినవారు కదా! మనిషిని కాపాడుట కొరకు ఒక దేవుని దూతను పంపి యుండవచ్చును కదా! ఆయన ఎందుకు వచ్చారు? అని ఆయనలో ఉండిన ప్రశ్నను తనయొక్క మంత్రి వద్ద అడిగారు. మంత్రి రాత్రి అంతా బాగా ఆలోచించి చివరిగా ఒక నిర్ణయమునకు వచ్చారు. మరుసటి రోజు రాజుగారి కోటకు వెళ్లి మనిషిని కాపాడుటకు యేసు ఎందుకు రావలెను అని మీరు అడిగిన ప్రశ్నకు సమాదానము కనిపెట్టాను అన్నారు. రండి, మనము కోటను వదిలి అద్దరికి వెళ్లవలెను అని చెప్పి

రాజుయొక్క ఆయన కుమారుడు మరియు సైనికులు అని విస్తారమైన సైన్యముతో వంకను దాటుటకు వెళ్ళినప్పుడు. రాజుగారు కొంచెము కూడ ఎదురుచూడని విధంగా ఆయన యొక్క కుమారుడిని మంత్రిగారు వంకలో త్రోసివేసారు. దీనిని చూసిన రాజుగారు కొంచెము కూడ ఆలోచించకుండా వంకలో దూకిన తన కుమారుడిని కాపాడారు. బయటికి వచ్చిన తరువాత మంత్రిగారి వద్ద కోపముతో, ఎందుకు నా కుమారుడిని వంకలో త్రోసారు అన్నారు. వెంటనే మంత్రి మీ కుమారుడు వంకలో పడినప్పుడు "ఆయనను కాపాడండి" అని ఆజ్ఞాపించినట్లయితే కాపాడుటకు నేను ఉన్నాను, యుద్ధ సైనికులు ఉన్నారు. ఇవన్ని ఉండి కూడా మీరు ఎందుకు వంకలో దూకారు? అన్నారు. "నేను అతని మీద హద్దులేని ప్రేమ ఉంచియున్నందువలన ఎవరిని ఎదురు చూడకుండా నేనే వంకలో దూకి నా కుమారుడిని కాపాడాను" అన్నారు రాజుగారు.



వెంటనే మంత్రిగారు రాజును చూసి, "దానివలెనె తాను దేవుడైనటువంటి యేసు క్రీస్తును, పాపమునుండి, శాపమునుండి, సాతాను బంధకమునుండి చిక్కుకొని పరితపించి మరణమునకు నేరుగా పరుగెడుచున్న తనయొక్క పిల్లలను కాపాడుటకు తనయొక్క దూతలను పంపకుండా ఆయనే మనిషిగా ఇక్కడ భూమికి వచ్చారు. అది మాత్రమే కాకుండా ఆయన పక్షపాతము చూపు వాడు కాడు. అందుచేతనే ధనవంతుడు, పేదవాడు, బానిస, యజమానుడు, మంచివాడు, చెడవాడు, మగ, ఆడ, తెలుపు, నలుపు అని ఎటువంటి పక్షపాతము చూడకుండ మనిషి మీద ఆయన మిక్కిలి ప్రేమ ఉంచి యున్నందువలన వానిని కాపాడుటకు ఆయనే దిగివచ్చి సజీవముగా బలి అయ్యారు" అన్నారు.

ఇలా యేసు మనుష్యులను వేరుపరచి చూడకుండా అందరి వద్దనూ ఒకే విధమైనటువంటి ప్రేమ చూపుట వలె మనము కూడ ఈ పండుగ రోజులలో మనలను చుట్టుప్రక్కన ఉన్న ప్రజలను. పేద బడుగు మరియు బలహీనమైన ప్రజలు అని ప్రతిఒక్కరిని తృణీకరించకుండా క్రీస్తుయొక్క ప్రేమను తెలియజేస్తాము. "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి." (మత్తయి 7:12). యేసు యొక్క పుట్టుక సువార్తను "నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుడి" అన్నటువంటి ప్రధాన ఆజ్ఞను మనకు తెలియజేయుచున్నది. తనను తానే ప్రేమించలేని ఒక మనుష్యుడు ఈ భూమి మీద ఉండడు. తనను తన కుటుంబమును ఒకడు ఎలా పక్షపాతము లేకుండా ప్రేమిస్తాడో, అదేవిధముగా మనతో చదివే స్నేహితులు, మనకు క్రింద ఉద్యోగము చేసే పనివారు, మనకు వ్యతిరేకుల మీద పక్షపాతములేకుండా ప్రేమను చూపించి మంచి పనులు చేయవలెను అనునదే యేసయ్య యొక్క పుట్టుక యొక్క సువార్త.

యేసయ్య వద్ద తప్పులు కనిపెట్టుటకు వ్యభిచార పాపమును చేయుచున్న ఒక స్త్రీని ఆయనయొద్దకు తీసుకొని వచ్చినప్పుడు, ఆ స్త్రీ యొక్క హృదయములో, ఈయన ఖచ్చితముగా శిక్షిస్తారు అని తలంచియుండవచ్చును. కాని యేసు ఆ స్త్రీని చూసి పాపి అని పక్షపాతము చూపకుండా ప్రేమించినందువలన ఆమెకు శిక్షవిధించకుండా విడుదలచేసెను.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా!"దేవునికి పక్షపాతములేదు" (రోమా 2:11). క్రీస్తు మనలను ఎలా నడిపించుచున్నాడో అలాగే మనము ఇతరులతో నడుచుకొనవలెను అని క్రీస్తు యొక్క జన్మము యొక్క సువార్త మనకు తెలియజేయుచున్నది. కాబట్టి మనము మనలను చుట్టియున్న ప్రజల మీద పక్షపాతము చూపకుండా దేవునియొక్క ప్రేమను తెలియజేసి క్రీస్తు యొక్క పుట్టుక రోజున పండుగ జరుపుకుందాము.**

# మేలు చేద్దాం!




అతడు (కొర్నేలీ) దేవుని భక్తిపరముగాను తన ఇంటివారందరితోకూడా దేవునియందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహు ధర్మము చేయుచు, ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు. (అపోస్తలుల 10:2). కొర్నేలీ అనబడే శతాధిపతి, దేవుని మీద నమ్మకముంచి భయముతో నడుచుకొనవలెను అని తెలుసుకొని నడుచుకున్నాడు. దేవుని భయముతోను అతడు పేద ప్రజలకు బహు దానధర్మములను చేయుచు వచ్చాడు. దేవుని దూత వచ్చి కొర్నేలీతో ప్రత్యక్షముగా మాట్లాడి, "నీ ప్రార్థనలును, నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి" అని చెప్పారు. మనము వేరొకరికి సహాయము చేయునప్పుడు అది పరలోకమునందు దేవునికి ముందుగా పోయి నిలబడుతుంది. కాబట్టి మేలు చేయుటకు మనలను అప్పగించుకొనవలెను.

## ఎందుకు మేలు చేయవలెను?

### దేవుని ఆజ్ఞ

"బీదలు దేశములో ఉండకమానరు. అందుచేత నేను-నీ దేశములోనున్న నీ సహోదరులగు దీనులకును బీదలకును ఆవశ్యముగా నీ చెయ్యి చాపవలెనని నీ కాజ్ఞాపించుచున్నాను" (ద్వితీయోప 15:11). దీనులకు సహాయము చేయవలెను, దారాళముగా చేతులు చాపి నీ సహోదరునికి సహాయము చేయవలెను అని దేవుడు ఆజ్ఞాపించియున్నారు. సామెతలు 17:5ను చదువునప్పుడు. ఒక బీదను వెక్కిరించునప్పుడు, మీరు వానిని సృష్టించిన దేవునిని నిందించుచున్నట్లుగా దేవుడు చెప్పుచున్నాడు. దీనులను చులకనగా ఎంచకూడదు. ఏలయనగా ప్రభువు బీదలమీదను, దీనుల మీదను కనికరమును, అక్కర గలవాడుగా ఉన్నందువలన ఈ ఆజ్ఞను వ్రాసి యుంచారు.

### దేవుని అప్పిచ్చుచున్నాడు

బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు (సామెతలు 19:17). మనిషికి మనిషి అప్పు ఇవ్వవచ్చును. కాని ఆకాశమును భూమిని సృష్టించిన దేవుడే మనకు ఋణగ్రస్థుడుగా మారే అవకాశమును ప్రభువు మనకు

ఇచ్చుచున్నాడు. బీదలకు ఇచ్చునప్పుడు ప్రభువుకే అప్పు ఇచ్చుచున్నాడు అని చెప్పుచున్నాడు.

దశమభాగము లేదా కానుకను సంఘానికో, పరిచర్యకో ఇచ్చుటనే ప్రభువుకు ఇచ్చుచున్నాము అని అనేకులు తలంచుచున్నారు. అలాగ కాదు, ఒక బీదవాడికి ఇచ్చునప్పుడు, ఒక వెధవరాలికి సహాయము చేయునప్పుడు, బాధించబడిన ప్రజలకు ఇచ్చునప్పుడు ప్రభువుకు అప్పు ఇచ్చుచున్నాము. బీదలకు మీరు ఇచ్చునది మీరు ప్రభువు మీకు మరల ఇచ్చును.

## ఎవరు మేలు చెయ్యవలెను?

"మేలు చేయుట నీ చేతనైనప్పుడు దాని పొందదగినవారికి చేయకుండ వెనుకతియ్యకుము" (సామెతలు 3:27). అందరికి చెయ్యాలి అని చెప్పలేదు. పొందదగినవారికి చెయ్యవలెను అని మాత్రమే లేఖనము చెప్పుచున్నది. ఒకరోజు రెండు చేతులు లేని ఒక సహోదరుడు వచ్చారు. ఆయనను చూస్తే ఎవ్వరికైనా మనసులో కనికరము కలుగుతుంది. కాని నాకు అతని మీద కనికరము రాలేదు.



"నా కుమార్తెకు వివాహము నిశ్చయించాను, ఎటువంటి పని నేను చెయ్యలేను, వివాహమునకు వచ్చేవారికి భోజనము సిద్ధపరచాలి, దానికి ధనము లేదు అని చెప్పి ఏడ్చారు. ఆయనకు సహాయము చేయవలేనన్న తలంపే నాలో కలగలేదు. ప్రభువు ఇవ్వవలసిన తలంపును నాకు ఇవ్వలేదు, వివాహ దినము రోజున మీకు ధనము సమకూరుతుంది, మీ యొక్క చిరునామను ఇచ్చివేసి ధైర్యముగా వెళ్లండి అని చెప్పి పంపాను.

పరిచర్యలో ఉండే ఒక సహోదరుని వద్ద ధనమును ఇచ్చి ఆయనను గురించి విచారించిన తరువాత ధనమును ఇవ్వండి అని చెప్పి పంపాను. ఆయన యొక్క వివాహమునకు వెళ్ళి విచారించినప్పుడు, "ఆయన యొక్క పిల్లలకు వివాహము ముగిసి ఎన్నో సంవత్సరములు గడుచుచున్నది, ఆయన ఇంటిలో నేడు ఎటువంటి వివాహము లేదు" అని చెప్పారు. మోసపూరితముగా ధనమును తీసుకొనుటకు వచ్చినదానిని దేవుడు ఎరిగియుండినందువలన దేవుడు నా హృదయమును మూసివేసారు. అందువల్లనే ఆయన మీద నాకు కనికరము కలుగలేదు. మోసపుచ్చేవారికి మేలు చేయకుండా, చెయ్యతగినవారికి చెయ్యవలెను అని ప్రభువైన యేసు క్రీస్తు చెప్పుచున్నాడు.

## విశ్వాసుల కుటుంబస్థులకు చెయ్యండి

"కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరిన వారియెడలను మేలు చేయుదము" ( గలతీ 6:10) జాతి మత వ్యత్యాసాలు లేకుండా, ఎవరైనను వారికి అవసరత ఉన్నదా అని చూసి సహాయము చెయ్యండి. విశ్వాసుల కుటుంబస్థులకును మేలు చెయ్యవలెనని లేఖనము మనకు చెప్పుచున్నది. యేసును ఎరుగని కుటుంబమునుండి రక్షించబడి వచ్చియున్నవారికి, ఒక కష్టము అంటే వారికి ఖచ్చితంగా సహాయము చెయ్యవలెను. ఒక విశ్వాసికి సహాయము చెయ్యుటకు ఎవరు లేకుండా ఉన్నప్పుడు వారికి మేలు చెయ్యకుండా ఉన్నామంటే అది పాపము.

## దేవుని సేవకులకు చెయ్యండి

"....వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను". (సామెతలు 3:27) ఎవరి ద్వారా వాక్యమును విని ఆశీర్వాదమును పొందుకొంటారో, ఆ వాక్యమును బోధించేవారికి మేలైనవాటికి పంచి ఇవ్వవలెను. సేవకులకు మేలు చెయ్యవలెను అని లేఖనము చెప్పుచున్నది. మీ గ్రామములో, పట్టణములో ప్రతి గ్రామమునకు వెళ్ళి సువార్తను ప్రకటించేవారు, కర పత్రము పరిచర్య చేసేవారు, నడిచి పరిచర్య చేసేవారు ఎంత మంది ఉన్నారు. వారికి ఒక సైకిల్ కొని ఇవ్వవచ్చునే, ఒక పూట ఆహారమును అందించవచ్చునే, ఒక వస్త్రమును కొని ఇచ్చి వారిని పరిచర్యలో ఉత్సాహ పరచవచ్చును. వాక్యమును మీకు బోదించే బోదకులకు మంచివాటిని పంచి ఇవ్వండి. ప్రభువు యొక్క సేవకులను సారెపతు విధవరాలివలె ఉపచారము చేసి చూడండి. ప్రభువు మిమ్ములను హద్దులేకుండా ఆశీర్వదించును. "...మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును" (మత్తయి 25:40).

ప్రియమైన యవ్వనస్థులారా! అప్పులు తీయకుండా, మీ చేతిలో ఉండేవాటితోనే ఒక భాగమును మీ సంఘములో లేదా మీకు తెలిసిన సేవకులు, మిషనరీలు, మీతో చదివే సహ విద్యార్థుల యొక్క చదువుకొరకు. రోడ్డు ప్రక్కన ఉండే బీద, దీనులకు మీ చేతనైనంత సహాయమును ఈ యొక్క క్రీస్తు జన్మించిన నెలలో మంచిని చేసి, యేసు క్రీస్తు అనుగ్రహించే ఆశీర్వాదమును పొందుకొనండి! ఆమెన్!



# సమ్సోను

## ఇశ్రాయేలుయొక్క 13వ న్యాయాధిపతి

చదువుము న్యాయా13-16 అధ్యాయములు

### పరిచయం

సమ్సోను అనగా సూర్యునికి సమమైనవాడు, ధృఢమైనవాడు లేదా బలమైనవాడు అని అర్థము. ఇతను పాత నిబంధన గ్రంథములో మిక్కిలి పేరు ప్రఖ్యాతిగాంచిన ఒకడిగా ఉన్నాడు. ఇతడు తన వంశస్థుడైనటువంటి జొర్యాపట్టణస్థుడునైనా మనోహ యొక్క కుమారుడు. సమ్సోను యొక్క జన్మము అతని తల్లిదండ్రులకు అద్భుతమైన విధముగా తెలియజేయబడింది. (న్యాయాధిపతులు:13)

## ప్రత్యేక నైపుణ్యాలు

- 300 నక్కలను పట్టుకొని దివిటీలను తెప్పించి తోకతట్టు తోకను త్రిప్పి రెండేసి తోకల మధ్యను ఒక్కొక్క దివిటీ కట్టి ఆ దివిటీలో అగ్ని మండచేసి ఫిలిష్తీయుల పనల కుప్పల పైరును, ద్రాక్షతోటలను ఒలీవతోటలను తగులబెట్టెను.
- ఒక గాడిద యొక్క దవడ ఎముకతో 1000 మందిని చంపాడు.
- మేకపిల్లను చీల్చునట్లు వట్టిచేతులతోనే ఒక బొబ్బరించుసింహమును చీల్చెను.
- లేఖనములలో సింహమును చీల్చిన మొదటి వ్యక్తి సమ్సోను.
- జన్మించినప్పటినుంచి దేవునికొరకు నాజీరు చేయబడినవాడు.
- లెక్కించలేనంతగా శారీరక బలముకలిగినవాడుగా ఉండెను. దానిని దేవుని కొరకును, అతని సొంత మహిమకొరకు ఉపయోగించాడు.
- అతడు జన్మించుటకు ముందుగానే అతని తల్లిదండ్రులను సంప్రదించిన దేవుని దూతయొక్క సూచన ప్రకారముగా, సమ్సోను దేవునియొక్క ఉద్దేశమును నెరవేర్చాడు.
- అతడు ఇశ్రాయేలును ఫిలిష్తీయుల చేతినుండి విడిపించి రక్షించాడు.
- అతడు ఫిలిష్తీయుల యొక్క బానిసత్వమునుండి ఇశ్రాయేలును విడిపించినవారిలో శ్రేష్ఠమైనవాడుగా ఉన్నాడు.
- ఫిలిష్తీయుల యొక్క రోజులలో ఇశ్రాయేలును 20 సంవత్సరములు న్యాయము విచారించాడు.

## బలహీనత

- సమ్సోను అనేక సమయాలలో నిబంధనలను, దేవునియొక్క చట్టమును అతిక్రమించాడు.
- సున్నతిలేని ఫిలిష్తీయులయొద్ద సంబంధమును కలుపుకొని, దానివల్ల అనేక సమస్యలను ఎదుర్కొన్నాడు.
- తనయొక్క సామర్థ్యాలను వివేకరాహిత్యముగా ఉపయోగించాడు.
- ద్రాక్షపండ్లకు దూరముగా ఉండవలసిన వాడు ద్రాక్షతోటలోనికి ప్రవేశించాడు.
- వేశ్యాయొద్దకు వెళ్లి తనను తాను అపవిత్రపరచుకొన్నాడు.
- మరణించిన శవము వద్దకు సమీపించుటకు అతనికి నిషేదమును విధించినప్పటికి, మరణించిన సింహముయొక్క శరీరమునుండి తేనెను తన చేతులతో తీసుకొని తాను తినుటయే కాకుండా తనయొక్క తల్లిదండ్రులకు కూడా ఇచ్చాడు.
- దెలీలా అనబడే అన్య స్త్రీ యొద్ద స్నేహముచేసి, అతని బలముయొక్క రహస్యమును ఆమెకు తెలియజేయుటవలన అతని తల వెంట్రుకలు క్షౌరము చేయబడుటవలన, అతని బలము అతనిని వదిలి తొలగిపోయింది.
- పిలువబడిన ఉద్దేశమును మరచి ఐహిక కోరికలు కలిగినవాడుగా, దేవుని యొక్క ఆజ్ఞను అతిక్రమించేవాడుగాను మారిపోయాడు.
- కన్నవారియొక్క మాటలను నిర్లక్ష్యము చేసాడు.



# క్రిస్మస్ బహుమతి

డిసెంబరు నెల అనగానే బడ్జెట్టు వేసి ఏమి బహుమతులు కొందాము అని ఆలోచించి, కొనుటకు సిద్ధపడుచున్నారు. యేసు క్రీస్తు జన్మించినప్పుడు, ముగ్గురు శాస్త్రులు అత్యంత విలువకలిగిన వస్తువులతో ఆయనను చూచుటకు వెళ్ళారు. ఆయనకు ఇవ్వబడిన ఆ యొక్క విలువకలిగిన వస్తువులు ఏమి? ఎందుకొరకు విలువకలిగిన వస్తువులు ఇవ్వబడింది?

## బంగారము (ఒక రాజుగారికి తగిన బహుమతి)

రాజుగారు జన్మించియున్నారు అని సువార్తను విని, యేసుకు విలువకలిగిన బంగారమును బహుమతిగా తీసుకొనివచ్చారు. ఎందుకు బంగారమును యేసుకు బహుమతిగా ఇవ్వవలెను? బంగారము ఒక అత్యంత విలువకలిగిన వస్తువు! యేసు క్రీస్తు మనిషిగా జన్మించిన కూడా, ఆయన లోకమును పరిపాలించే రాజు కాబోవుచున్నారు కాబట్టి రాజుగారికి తగిన బహుమతి అందించి ఆయనను ఘనపరచారు.

నేడు మీరు రాజులకు రాజుగా ఆసీనుడైయున్న యేసు క్రీస్తు యొక్క జన్మించిన రోజున ఆయనను ఏమి బహుమతి ఇవ్వబోవుచున్నారు? ఆయన మీ వద్ద బంగారమునో, వస్తువునో ఎదురుచూడలేదు. ఆయన మీ యొక్క హృదయమును మాత్రమే ఎదురుచూచుచున్నాడు. దానిని ఆయనకు సంపూర్తిగా ఇచ్చుటకు సిద్ధమా?

## సాంబ్రాణి (ఒక ప్రధానయాజకునికి తగిన ఒక బహుమతి)

సాంబ్రాణి అనునది ఒక సువాసన కలిగిన మిశ్రమము. దీనినే యేసు క్రీస్తుకు శాస్త్రులు కానుకలుగా సమర్పించారు. (మత్తయి 2:11). యేసయ్యను ఒక ప్రధాన యాజకునిగ భావించి, ఈ యొక్క బహుమతి ఇవ్వబడియుండవచ్చును. యేసు తమ యొక్క సొంత రక్తమును చిందించి, దానితో మనలను కడిగి రక్షించి ఆయన యొక్క బిడ్డగా మార్చియున్నాడు. ఆయన రక్తముచేత సంపాదించి ఇచ్చిన రక్షణను మనము కోల్పోకుండా కాపాడుకొనుటకు మనకొరకు బ్రతిమాలి మనవిచేసుకొనుచున్నాడు.

నేడు ఈ యొక్క వెలకట్టలేని రక్షణను పొందుకొనిన మీరు కూడ ప్రార్థన అనబడే సాంబ్రాణిని ప్రతిరోజు ఆయనకు బహుమతిగా ఇచ్చుటకు సిద్ధమా?

## బోళము (మరణించబోయే ఒకరికి తగిన బహుమతి)

ఇది కూడ ఒకవిధమైన సువాసన ద్రవ్యమే. కాని మరణించిన వారిని పాతిపెట్టునప్పుడు వారియొక్క శరీరము మీద పూయబడే సువాసన ద్రవ్యము. సరే, పుట్టిన బిడ్డకు ఎందుకు బోళమును ఎందుకు బహుమతిగా ఇచ్చారు అని మీరు మాట్లాడవచ్చును! యేసు క్రీస్తు ప్రజలకొరకు తనయొక్క ప్రాణమును అర్పించును అనునది శాస్త్రులు ముందుగానే ఎరిగియుంటే, బోళమును బహుమతిగా ఇచ్చియుండవచ్చును. మరణము ద్వారా లభించబోయే రక్షణను పొందుకొనియున్నారా? లేదంటే మీ కొరకు సిలువలో ఆయన చిందించిన రక్తము అంతా వ్యర్థమైపోవును.

కాబట్టి, యేసు క్రీస్తు సిలువలో తనయొక్క ప్రాణమును అర్పించి మిమ్ములను కాపాడిన ఆ యొక్క ప్రేమ పూర్వకమైన రక్షణను మీ యొక్క స్నేహితులకు చెప్పుటకు సిద్ధమా?

## ఇస్సాకు – రిబ్కా

### తమ బిడ్డల వద్ద పక్షపాతమును చూపించారు



రిబ్కా తన కనిష్ట కుమారుడైనటువంటి యాకోబును ఎక్కువగా ప్రేమించెను. ఇస్సాకు ఏకపక్షంగా తన మొదటి కుమారుడైనటువంటి ఏశావును ప్రేమించి ఆయనను ఆశీర్వదించుటకు ఆలోచించెను. రిబ్కా యాకోబు మీద ఎక్కువ ప్రేమ కలిగియుండెను మొదటి కుమారుడైనటువంటి ఏశావును మోసపుచ్చి రెండు ఆశీర్వాదములను యాకోబుకు తీసి ఇచ్చెను. దీనిని తెలుసుకున్న ఏశావు, తన తల్లిగారు తన సహోదరుడు తనను మోసపుచ్చినందువలన తన తమ్ముడిని హత్య చేయుటకు నిర్ణయించెను. దీని నిమిత్తము రిబ్కా యాకోబును హారానులోగల తన సహోదరుడైనటువంటి లాబాను వద్దకు పంపెను.

ఏశావు ఇంటిని వదిలి బయటికివెళ్ళాడు. ఇద్దరు పిల్లలు తల్లిదండ్రుల వద్ద లేరు. పక్షపాతము చూపినందువలన ఇస్సాకు రిబ్కా తమ పిల్లలను తామే విడిపోవలసిన పరిస్థితిలోనికి నెట్టివేయబడ్డారు (ఆదికాండము 27వ అధ్యాయము).

ప్రియమైన యవ్వనస్థులారా! అబద్ధము, మోసపుచ్చడమువలన రిబ్కాకు ఏమి లభించింది? బిడ్డల మధ్య విభేదాలు, హత్యా తలంపుతో కుటుంబమే చెదరిపోయింది. ఆమె విత్తిన పక్షపాతము అనబడే విత్తనము ద్వారా చెట్టుగా ఎదిగి విరోధము అనబడే ఫలమును అందించింది. నేడు మీరు కూడా పక్షపాతము చూపుచున్నారా?

## ద్రాక్షతోట ఇంటి యజమానుడు



### తన పనివారి వద్ద పక్షపాతాము చూపలేదు

అరుణోదయమున బయలు దేరిన ఇంటి యజమానుడు ద్రాక్షతోటకు ఒకరిని డబ్బుకు మాట్లాడి తోటకు పంపినాడు. మూడు గంటల సమయములో ఆరు గంటల సమయములో 9వ గంట సమయములో పదకొండు గంటల సమయములో 'మాకు పనిలేదు' అని చెప్పిన అందరితో న్యాయముగా కూలీ మాట్లాడి పనిలో కుదిర్చాడు. పని ముగిసిన వెంటనే అందరికి సమానంగా ఒక ధనము కూలికి ఇచ్చాడు. దానిని చూసి, అరుణోదయమునుండి పని చేసినవారు అసంతృప్తి చెంది సణుగుకున్నారు. దానికి ఇంటి యజమానుడు "స్నేహితుడా, నేను నీకు అన్యాయము చేయలేదే; నీవు నాతో ఒక ధనము సంపాదించలేదా? నీ దానిని నీవు తీసుకొని వెళ్లు, నీకు ఇచ్చిన దానివలె నీకు వెనుక ఆలస్యముగా వచ్చిన ఇతనికి ఇచ్చుట నాయొక్క ఇష్టము" అని అందరికి సమముగా కూలి ఇచ్చి పంపించారు. (మత్తయి 20:1-16).

ప్రియమైన యవ్వనస్థుడా! పక్షపాతము లేకుండా అందరిని ఒకే విధముగా చూసినందువలనే ఒకే కూలిని ఆ యొక్క ఇంటి యజమానుడు ఇచ్చారు. నేడు మీరు కూడ న్యాయమైన పద్ధతిలో పక్షపాతములేకుండా నడుచుకుంటారా?



## యాకోబు తన భార్యలవద్ద పక్షపాతమును చూపారు

యాకోబు తన అన్న అయినటువంటి ఏశావుకు భయపడి పరుగెత్తి తన తల్లి సహోదరుడైన లాబాను వద్దకు వెళ్లి అక్కడ అతడు గొఱ్ఱెలను మేపుచు వారితో జీవించుచు వచ్చెను. లాబాను నీవు చేసే పనికి ఎంత కూలి కావలెనని యాకోబు వద్ద అడిగినప్పుడు, లాబాను యొక్క కనిష్ఠకుమార్తె అయినటువంటి రాహేలును యాకోబు ప్రేమించినందువలన ఆమెతో వివాహము చేయమని అడిగారు. ఆమె కొరకు 7 సంవత్సరములు గొఱ్ఱెలను మేపుటకును సమ్మతించెను. 7 సంవత్సరములు ముగిసిన వెంటనే లాబాను తన మొదటి కుమార్తె మోసపుచ్చి వివాహమును చేసాడు. దీనిని యాకోబు తెలుసుకొన్నప్పుడు కోపము రగులు కొనగా రాహేలును అతనికి భార్యగా ఇచ్చాడు. లేయా జబ్బు కళ్లు కలది. రాహేలు చూపునకు సుందరియునైయుండెను. కాబట్టి రాహేలుకొరకు మరల 7 సంవత్సరములు పని చేసాడు. రాహేలు సుందరవతియైయుండుట వలన యాకోబు లేయా కన్నా రాహేలును ఎక్కువగా ప్రేమించెను. యాకోబు లేయావద్ద పక్షపాతము కలవాడిగా నడుచుకున్నాడు. లేయాను పక్షపాతముతో జరిపినదానిని ప్రభువు చూచి ఆమె గర్భము ధరించునట్లు చేసెను. రాహేలును గొడ్రాలుగ ఉండెను (ఆదికాండము 29:13-3).

ప్రియమైన యవ్వనస్థులారా! మీరు కూడా నేడు లేయావలె కృంగుదల మధ్యలో ఉన్నారా? సొమ్మసిల్లి పోకండి! ఓపికతో ప్రభువు కొరకు కనిపెట్టుకొనియుండుడి. దేవుడు పక్షపాతము కలవాడు కాదు.

## యోసేపు తన సహోదరునికి పక్షపాతము చూపారు



ఐగుప్తులో ఏడు సంవత్సరములు కరువు మిక్కిలి భారముగా ఉన్నప్పుడు, యోసేపు యొక్క ప్రణాళిక చొప్పున ధాన్యముల తొట్లు నింపబడియున్నది. ఖజానా కూడా నిండియుండెను. యోసేపు తండ్రిగారు ఆయన యొక్క 11 మంది సహోదరులును నివసించిన కనాను దేశమును కూడా కరువు ముట్టినందువలన వారు ధాన్యము కొరకు ఐగుప్తుకు వచ్చారు. తమ ద్వారా బానిసగా అమ్మివేయబడిన సహోదరుడు యోసేపు ఆ దేశపు యొక్క పరిపాలన అధికారి అన్నదానిని ఎరుగకుండ ఆయన ముందు సాష్టాంగ పడి నమస్కరించారు ధాన్యమును కొనుక్కొని వెళ్లారు. తన సహోదరులను గుర్తెరిగిన యోసేపు, తన అన్న సిమ్యోనును చెరసాలలో ఉంచి, "మీ చిన్న తమ్ముడు బెన్యామీనును తీసుకొని రండి. అప్పుడు మీరు అన్యదేశముపు వేగులవారు కాదు అని నమ్ముచున్నాను" అని చెప్పి పంపాడు. సిమ్యోనును తీసుకొని పోవుటకును మరల దాన్యమును తీసుకొని వెళ్లుటకును తన యొక్క తమ్ముడు బెన్యామీనును తీసుకొని వచ్చిన వెంటనే, ప్రేమతో అతని మనస్సు పొంగిపోయింది. యోసేపు యొక్క బల్లనుండి భోజనమును వారికి వంతులు తీసి పంపినప్పుడు వారందరి వంతుల కన్నా బెన్యామీనుయొక్క వంతు అయిదు రెట్లు ఎక్కువగా ఉండినది. యోసేపు తనయొక్క అందరు సహోదరులకన్నా బెన్యామీనును ఎక్కువగా ప్రేమించినందువలన అతనికి ఎక్కువగా పంచి ఇచ్చాడు (ఆది: 43, 44).

ప్రియమైన యవ్వనస్థులారా! తన తల్లి కనినటువంటి కుమారుడైనటువంటి తన యొక్క తమ్ముడి పైన పక్షపాతమును చూపి అధికముగా ధాన్యమును ఆహారమును అతనికి ఇచ్చాడు. మీరు కూడ యోసేపు వలె పక్షపాతము చూపకండి?

# ప్రార్థించే హస్తముతో

## డిసెంబరు 2023

### ఇశ్రాయేలు దేశము

• గాజాకు చెందిన హమాజ్ తీవ్రవాద సంస్థ, ఇశ్రాయేలులో గల యెరూషలేము మీద 5000 క్షిపణులను పంపి దాడి చేసినది.

• ఈ దాడిలో ఇంతవరకు సుమారు 1700 మంది మరణించారు. ఇశ్రాయేలు దాడి వలన గాజాలో గాయపడిన సుమారు 7,900 మంది చికిత్సను పొందుకొనుటకు వీలు కాకుండా బాధపడుచున్నారు.

• గాజాలో 34 ఆరోగ్య కేంద్రాలు దాడిచేయబడి, 11 ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు చంపబడ్డారు. గాజా నుండి ఇంతవరకు 3.38 లక్షల మంది వెలివేయబడియున్నారు. గాజాలో నివసించే సుమారు 50,000 గర్భిణీలకు త్రాగునీరు లేదు అని ఐక్యరాజ్య సమితి ఆహార మండలి తెలియజేసింది.

• తీవ్రవాదులకు వ్యతిరేకముగా ఇశ్రాయేలు జరిపిన దాడిలో 2500కు పైబడిన తీవ్రవాదులు చంపబడ్డారు.

### ప్రార్థన విన్నపములు

1 . ఇశ్రాయేలు దేశము కాపాడబడుటకు, యెరూషలేము మరియు ఇశ్రాయేలుకు సమాదానము కలుగునట్లు ప్రార్థించండి. దాడిలో మరణించిన సుమారు 1700 మంది కుటుంబములు ఆదరణపొందుకొనునట్లు, గాయపడినవారు త్వరగా స్వస్థపరచబడునట్లు ప్రార్థించండి.

2. గాజానుండి వెలివేయబడిన ప్రజలు భద్రత కలిగిన ప్రాంతములలో బస చేయునట్లును, సరైన ఆహారములు అందించబడునట్లును ప్రార్థించండి.

3. ప్రపంచములో చాలా ప్రాంతములలో నుండి పనిచేయుచున్న తీవ్రవాదులు మారుమనస్సు పొంది యేసును అంగీకరించునట్లు ప్రార్థించండి.

4. ఇశ్రాయేలు ప్రజలు యేసును స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు ప్రార్థించండి.






### హత్యలు

• హత్యలు అధికముగా జరిగే దేశాలలో ఇండియా ఎనిమిదవ స్థానములో ఉన్నది అని అమెరికా పరిశోధన సంస్థ తెలియజేసింది.

• పోయిన సంవత్సరములో రెండవ స్థానములో ఉన్న ఇండియా, క్రింది స్థానములకు జారబడింది. ఇండియాలో ప్రతిరోజు సుమారు 82 మంది హత్య చేయబడునట్లుగాను, 11 కిడ్నాప్ సంఘటనలు జరుగుచున్నట్లుగాను జాతీయ పరిశోధన సంస్థ విడుదల చేసింది.

• ఇండియాలో ఝార్ఖండ్ రాష్ట్రములో ఎక్కువ హత్యలును, ఢిల్లీలో కిడ్నాప్ సంఘటనలు ఎక్కువగా జరుగుచున్నట్లుగా నివేదిక తెలియజేయుచున్నది.

• పాత కక్ష్యలు, ఆదాయం, గొడవలు వంటి కారణములచేత అత్యధికమైన హత్యలు జరుగుచున్నవి.

### ప్రార్థన విన్నపములు


1. ఇండియాలో జరుగు దారుణహత్యలు నిలుపబడునట్లు, దేశములో సమాధానము కలుగునట్లు ప్రార్థించండి.

2. ప్రతిరోజు జరిగే హత్యలచేత 82 మంది మరణించుచున్నారు. రక్తము చిందించుట మన దేశమును వదిలి పునాదులతో సహా నివారించబడునట్లు ప్రార్థించండి.

3. ఒకరిని ఒకరు క్షమించి, చేదు జ్ఞాపకాలను మరచి సమాదానముతో సంతోషముతో జీవించవలెను అనబడే హృదయమును దేవుడు అనుగ్రహించుటకు ప్రార్థించండి.

4. హత్య చేయవలెనన్న తలంపుతో ఉండే వ్యక్తులు ఆ తలంపునుండి విడుదల పొందుకొనునట్లు ప్రార్థించండి.

5. హత్య చేయుటకు ప్రేరేపించే దురాత్మలు బంధించబడునట్లు ప్రార్థించండి.



## మణిపూర్

• రెండు తెగ ప్రజలమధ్య జరిగిన ఘర్షణ అల్లర్లుగా మారిన సంధర్భములో గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నముగా చేయబడి, లైంగిక వేధింపులకు గురయ్యారు.

• అనేక మంది శరణార్థులుగా పక్కన రాష్ట్రాలకు వలస వెళ్ళారు.

• మణిపూరులో హింస ప్రస్తుతము తగ్గిన స్థితిలో, సెప్టెంబరు నెల గంగుయిల్ ప్రాంతములో గల 2 గ్రామాలకు మధ్యలో మరల హింస చెలరేగి ముగ్గురు తుపాకి ద్వారా కాల్చబడి చంపబడ్డారు.

• చెలరేగుతూనే ఉన్న హింస ప్రజలమధ్యలో భయాందోళనలను కలిగించుచున్నది.

## ప్రార్థన విన్నపములు

1. హింసలవలన ఇళ్లను కోల్పోయి శిబిరాల్లో బస చేయుచున్న 50 వేలకు పైబడిన ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించండి.

2. మణిపూరులో రోజురోజుకు హెచ్చిస్తున్న హింసలు ఆపబడునట్లు ప్రార్థించండి.

3. 2 తెగ ప్రజలు సమాదానమును పొందుకొని వారిలో ఏకాభిప్రాయము కలుగునట్లు ప్రార్థించండి.

4. మహిళలు మరియు గర్భిణిలకు భద్రత కలుగునట్లు, లైంగిక వేధింపులు నిర్మూలించబడునట్లు ప్రార్థించండి.

5. ఇండియా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొని, మణిపూరు రాష్ట్రములో ఒక మంచి పరిస్థితి కలుగునట్లు ప్రార్థించండి.

## అశ్లీల సైట్లు

• ఇండియాలో యవ్వన వయస్సులోనే ఎక్కువ మొత్తములో అశ్లీల చిత్రాలను యువకులు చూచుచున్నారు అని, ప్రత్యేకముగా 13 వయస్సునుండే ఈ అలవాటే ప్రారంభమగుచున్నది అని, ప్రతిరోజు ఆ సైట్లను చూసే వారి సంఖ్య హెచ్చిస్తున్నట్లుగాను సమాచారము తెలియజేయబడినది.

• యవ్వన ప్రాయముగలవారు అశ్లీల చిత్రాలను ఎక్కువగా చూడటము వలన మొబైల్ ఉత్పత్తి ఎక్కువగుచున్నది, మెదడు సక్రమముగా పనిచేయకపోవుటకు దారితీస్తుంది అని, అశ్లీల చిత్రాలు మానసిక ఒత్తిడి వంటి మానసిక వ్యాధులకు కారణమగుచున్నది అని పరిశోధనలు తెలియజేయుచున్నది.

• అశ్లీల చిత్రాలను ఎక్కువగా చూసే ఒకరు వ్యతిరేక లైంగిక వేధింపు కలిగిన వ్యక్తిగా కలిగియుండుట వారియొక్క దీర్ఘకాల బంధాలను నశింపజేసి, శారీరక రీతిగా దగ్గర సంబంధముల సమస్యలకు దారితీస్తుంది.

• నేటి దినములలో యవ్వనస్థులు, చిన్నపిల్లలు, మగ, ఆడ, వివాహమయినవారు, రక్షింపబడినవారు, రక్షింపబడనివారు, సేవకులు, విశ్వాసులు, గొప్పపదవులలో ఉన్నవారు అని వివక్ష లేకుండా అందరు ఈ పాపమునకు బానిసగా మారియున్నారు.

## ప్రార్థన విన్నపములు

1. యవ్వన సంతతిని నశింపజేయుచున్న అశ్లీల వెబ్ సైట్ల పుటలు మన యొక్క ఇండియా దేశములో పూర్తిగా నిషేధించబడుటకు ప్రార్థించండి.

2. చిన్న వయస్సులోనే అశ్లీల చిత్రాలను చూడటము వలన ఇచ్చతో నింపబడి పలురాకాలైనటువంటి లైంగిక వేదింపులలో పాలుపంచుకునే యవ్వన సంతతికొరకు మిక్కిలి భారముతో ప్రార్థించండి.

3. పసి ప్రాయములోనే పిల్లలు ఈ తప్పుడు మార్గములో వెళ్లకుండుటకు, తల్లిదండ్రులు పిల్లల వద్ద మిక్కిలి కనికరముతో ప్రేమను చూపించి, మంచి సూచనలను అందించి నడిపించుటకు భారముతో ప్రార్థించండి.

4. అశ్లీల చిత్రాలు చూచుటవలన మానసిక ఒత్తిడి వంటి మానసిక రోగములకు గురయినవారు దానినుండి బయటికి వచ్చుటకు ప్రార్థించండి.

5. ఇందులో బానిసత్వముతో ఉన్నవారు అది పాపము అన్నదానిని గ్రహించి దానినుండి విడుదలపొందుకొనునట్లు మారుమనస్సు పొందుకొనునట్లు ప్రార్థించండి.



# దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు!

## రాజైన దావీదు ముగింపు

ప్రియమైన పిల్లలారా! దేవుడైన యేసుక్రీస్తు నామమున మీకు నా యొక్క శుభములు. చివరిగా ఈ నెల రాజైన దావీదు యొక్క ముగింపు ఎలాగుండెను అనుదానిని గురించి ధ్యానించి ముగించుదాం. (2 సమూయేలు. 5:10, 1 దినవృత్తాంతము 11:9) ఈ రెండు లేఖనభాగములో, "దావీదు రోజురోజుకు వృద్ధిచెందెను" అనునట్లుగాను, ఇంకొక అనువాదములో "రోజు రోజుకు సిరి సంపదలు పొందుకొనెను" చెప్పబడియున్నది.

### బలము

గొఱ్ఱెలను మేపుచు అరణ్యములో తిరుగుచున్న దావీదు, సమస్త ఇశ్రాయేలుకు రాజుగా హెచ్చించబడి, వర్ధిల్లుటకు కారణము లేదా రహస్యము (2 సమూయేలు 5:10, 1 దినవృత్తాంతములు 11:19) వెనుకవైపు, సైన్యములకు అధిపతియైనటువంటి ప్రభువు అతనితో ఉండినందువలన అని వ్రాయబడియున్నది. దావీదు అంతకంతకు అభివృద్ధి చెంది, వృద్ధిచెందుటకు కారణం: ఆకాశమును, భూమిని సృష్టించిన దేవుడైన ప్రభువు రాజైన దావీదుతో కూడ ఉండెను.

కాబట్టి, "సదాకాలము యెహోవాయందు నా గురి నిలుపుచున్నాను. ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను కదల్చబడను" (కీర్తన 16:8) అని పాడుచున్నాడు. యెహోవాయందు నా గురి నిలుపుకునే ఒక అనుభవము దావీదుకు ఉన్నింది.

యుద్ధ సమయమందు మాత్రమే కాదు, ఎలుగుబంటి, సింహము తనకు ఎదురుగా ఉన్నప్పుడు మాత్రమేకాదు, శత్రువులద్వారా, తన స్వంత కుమారుడు అబ్షాలోము ద్వారా తరుమబడినప్పుడు మాత్రమేకాదు... సదాకాలము యెహోవా మీద గురి ఉంచియున్నాడు. అవసరమైనప్పుడు మాత్రమే కాదు దావీదు యెహోవాను వెదకలేదు. సదాకాలము యెహోవాను వెదికే ఒక అనుభవము ఆయనకు ఉండేను.

దావీదు ఎప్పుడైతే మహా బలవంతుడైనటువంటి గొల్యాతుతో మొదటి యుద్ధమును ప్రారంభించాడో నాడు మొదలుకొని తనకు ఎదురుగా వచ్చిన, కనానీయులు, హిత్తీయులు, యెబూసీయులు, సిరియా, ఫిలిష్తీయులు, మోయాబీయులు అని చివరి వరకు జరిగిన అన్ని యుద్ధములలోను యెహోవా వైపు గురియుంచిన రాజైన దావీదు శత్రువులను చెదరగొట్టి, మహా గొప్ప విజయములను పొందుకొన్నాడు.

### ఆశీర్వాదము

దావీదు తండ్రియైనటువంటి యెష్షయి బెత్లెహేము అనబడే చిన్న ఊరిలో నివసించిన ఒక వ్యవసాయకుడు. గొఱ్ఱెలు పెంచెవాడు, కొంచెము గొఱ్ఱెలను (1 సమూయేలు 17:28) తమయొక్క ఆస్తిగా

ఉంచుకొని, అరణ్యములో వాటిని మేపుచుండిన దావీదు యెహోవా ద్వారా ఆశీర్వదించబడ్డాడు.

దేవుని యొక్క ప్రణాళికచొప్పున, సమూయేలు ప్రవక్త ద్వారా ఇశ్రాయేలుకు రాజుగా అభిషేకము చేయబడ్డాడు. గొల్యాతును జయించిన తరువాత, రాజైన సౌలుయొక్క కన్నుళ్లలో దావీదుకు దయ కలిగింది, సౌలు యొక్క కోటలోనికి రప్పింపబడ్డాడు. ప్రభువు యొక్క యుద్ధములను జరిగించు బాధ్యతను పొందుకొన్నాడు.



స్వరమండలమును వాయించి, రాజైన సౌలు మీద ఉండిన దురాత్మను తరిమెను. రాజైన సౌలుకు అల్లుడు అయ్యాడు. యూదాకు రాజుకు అభిషేకము చేయబడ్డాడు. రాజైన సౌలుయొక్క మరణము తరువాత



సమస్త ఇశ్రాయేలుకు రాజుగా తనయొక్క 37వ వయస్సులో రాజయ్యాడు.

ప్రభువు దావీదును, అతని ఇంటివారిని ఆశీర్వదించారు. ఒక వైపు ఎడతెరపిలేని యుద్ధములు జరుగుచుండినను, కరువులు సంభవించినప్పుడు, యెహోవా రాజైన దావీదుతో కూడ ఉండి దేశమును కాపాడి ఆశీర్వదించారు. శత్రువులనుండి కాపాడి విశ్రాంతిననుగ్రహించారు. దావీదు, యెహోవాకొరకు ఒక ఆలయమును నిర్మించుటకొరకు బంగారు, వెండి, యిత్తడి, యినుమును, మ్రానులు, రాళ్లు అని అన్నింటిని విస్తారముగా చేర్చారు.

ప్రభువు యెరూషలేములో దావీదుకొరకు ఒక అందమైన ఇంటిని, అందమైన ఒక కోటను ఏర్పరచారు. అది దావీదు నగరము అని పిలువబడింది. అనేకమైన భార్యలను, సుమారు 19 మంది పిల్లలను దయచేసి, “నీ యిల్లు రాజ్యము ఎన్నటెన్నటికి నాకు ముందుగా స్థిరపరచబడును” నా రాజ్యమును ఆయన భావితరాలకు స్థిరపరచి ఇచ్చాడు.

అన్నింటికి పైగా ప్రభువైన యేసయ్యా కూడ అబ్రాహాము కుమారుడుగానో, యోసేపు కుమారుడుగానో పిలువబడలేదు దావీదు కుమారుడు అనబడే పిలువబడ్డాడు (క్రొత్త నిబంధనలో 17 వాక్యములు ప్రభువైన యేసయ్యాను దావీదు కుమారుడు అని తెలియజేయుచున్నది). రాజైన దావీదు దీనికన్నా పైగా ఇంకేమి గొప్ప ఆశీర్వాదము కావలెను.

**ప్రియమైన పిల్లలారా, దావీదును ఆశీర్వాదించి వర్ధిల్లజేసిన ప్రభువు మిమ్ములను కూడా ఆశీర్వదించి హెచ్చించుటకు శక్తిమంతుడుగా ఉన్నాడు. కాని ప్రభువు మీతో కూడా ఉండవలెను. ప్రభువు మీతో కూడ ఉంటేనే, మీరు విశ్రాంతి పొందుకొనువారిగాను, ఆశీర్వదించబడేవారిగాను ఉండేందుకు అవుతుంది. ప్రభువైన యేసుని ప్రేమను వదిలి మిమ్ములను వేరుచేసే విషయములు ఏమి అనునది ఆలోచించి, వాటిని వదిలి, ప్రభువు యొక్క పాదములో అప్పగించుకొని, అవసరమును ప్రభువును వెతకకుండా, ఎల్లప్పుడు ఆయనను వెదకండి, ప్రభువు మిమ్ములను ఆశీర్వదించును. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు!**

# పట్టాలు

## ఉజ్జీవ పందేము!



தீபம்: காலேப்

'పట్టాలు' అనబడే శీర్షిక ద్వారా గడచిన కొన్ని రోగులుగా మారథాన్ వంటి పోటీ వీరుల సాధనల గురించి, వారియొక్క కఠిణ శ్రమ, పట్టువదలని ప్రయత్నము వంటివాటిని, లేఖనములో దేవునికొరకు తీవ్రముగా పరుగెత్తిన వారి గురించి ధ్యానించి, చాలా విషయములను నేర్చుకొనుచున్నాము. ఈ నెలలో కూడ ఈ శీర్షిక ద్వారా రాబోయే ఉజ్జీవముకొరకు ఎలా దేవునికొరకు తీవ్రముగా పరుగెత్తుట వంటి వాటిని గురించి ప్రభువు మీతో మాట్లాడుటకు ఇష్టపడుచున్నారు.




జపాను దేశమునకు చెందిన యూకీ కవాచి అనబడే వ్యక్తి ఆ దేశపు పాఠశాల ఒకదానిలో పరిపాలనాధికారిగా పనిచేసెను. అదే సమయమందు ఈయన తాత్కాలిక సమయముగా మారథాన్ పందెములో పాలుపంచుకొనుచు వచ్చెను. పరుగెత్తుటకు ప్రారంభించిన ఆరోజు బలమైన గాలితోపాటు వర్షము, గడ్డ కట్టే స్థాయిలో మంచు ఉండే పరిస్థితిలోను ఉండెను. అది మాత్రమే కాకుండా మారథాన్ పరుగు పందెము కొరకు పుట్టిన ఇతియోపియా, కెన్యా వీరులు ఒక పక్క తీవ్రముగా శిక్షణ తీసుకొని పోటీకి సిద్ధపడి వచ్చియున్నారు. ఇలా కవాచి విజయమును పొందుటకొరకైన సాధ్యమైన రెండ్లు తక్కువగానే ఉండెను. కాని యూకీ కవాచి, కఠిణమైన కాల పరిస్థితిలోను, బలము కలిగిన పోటీదారులను జయించి, బోస్టన్ మారథనులో మొదటి స్థానమును పొందుకొని విజయమును పొందుకొన్నారు. వాస్తవంగా మారథాన్ అనగానే అది ఓపిగ్గా పరుగెత్తి విజయమును పొందుకొంటారు. బోస్టన్ మారథానులో ప్రథమ స్థానమును చేరుకొని విజయమును పొందుకొన్నారు. సాధారణముగా మారథాను అనగానే అది ఓపికతో పరుగెత్తి విజయమును పొందుకొంటారు. కాని యూకీ ప్రారంభమునుండే వేగముగా పరుగెత్తారు.

ఆయనకు ఆయన వెనుక పరుగెత్తినవారికి సుమారు 300 మీటర్ దూరము ఉండెను. దీనిని ప్రారంభములో విమర్శించి, నవ్విన వర్ణదారులు యూకీ యొక్క వేగమును, పరుగును చూసి ఆశ్చర్యపడి ఆయనను ప్రశంసించుటకు ప్రారంభించారు. యూకీ కవాసి, పరిస్థితులనో, బలము కలిగిన పోటీదారులనో చూసి సొమ్మసిల్లి పోకుండా విజయము ఒకదానినే లక్ష్యముగా చేసుకొని పరుగెత్తినందువలన విజయమును పొందుకొన్నారు.

ఈయనను గురించి చదివేటప్పుడు, లేఖనములో ఏలీయా యొక్క అభిషేకమును కోరుకొని ఆయనకు వెనుక వెళ్లి ఆ యొక్క అభిషేకమును రెండంతలుగా పొందుకొనిన ఎలీషా గుర్తుకు వచ్చుచున్నాడు. ఆయన ఆ అభిషేకమును పొందుకొనుటకు ఏమేమి సవాళ్లను ఎదుర్కొన్నాడు? ఎలా జయించాడు? అని చూద్దాము.

### ఎలీషాయొక్క క్రయధనము

1 రాజులు 19:19-21 వరకు గల వాక్యములో ఎలీషా పరిచయమవుచున్నాడు, ఆయన దేవునియొక్క ప్రవచన వరమును నెరవేర్చే ఆహ్వానమును పొందుకొన్నాడు. ఆ కాలములో ఏలీయా ప్రవక్తను హత్య చేయుటకు ఆహాబు, యెజెబేలు వెదుకుచున్నారు. ఆ సమయమందు ఎలీషా తన ఇంటిని, కుటుంబమును వదిలి రావలెనని ఏలీయా ఆజ్ఞాపించారు. పైన సూచించిన లేఖన భాగములో ఎలీషా ఒక ఐశ్వర్యవంతుడిగా కూడా



ఉండియుండవచ్చును అని తెలియబడుచున్నది. ఇలా ఒక విలాసవంతమైన, ఆడంబరమైన జీవితమును వదిలివేసి ప్రాణమునకే ఆపదయైన ప్రవచన పరిచర్యను చేయు, ఎలియాను వెంబడించుటకు ఆయన తనను అప్పగించుకొని, ఉన్నత దర్శనమును లోబడ్డారు, ప్రభువును వెంబడించుటకు తన ఇంటిని, కుటుంబమును, తనకు కలిగిన అన్నింటిని కోల్పోవుటకు సిద్ధముగా ఉన్నాడు.

## అరుదైనది అడిగారు

ఏలీయా యొక్క కాలములో అనేకులు ప్రవక్తలు ఉన్నారు, కాని ఎలీషా ఏలీయావద్ద ఆయన యొక్క అభిషేకమునకు రెండంతలు అడిగారు. అప్పుడున్న ప్రవక్తలు ఎవరికి ఇటువంటి కోరిక కలుగలేదు. మనము ఒక విషయమును దేవుని వద్దనుండి పొందుకొనుటకు మనకు దానిపైన దాహము, కోరిక ఆవశ్యకము. ఎలీషా యొక్క దాహము, కోరిక ఎలీయా మీదనున్న అభిషేకము మీద మాత్రమే ఉండెను. అందుకొరకు ఆ స్థాయికి వెళ్లుటకు తెగించారు. దానివలన తాను 2 రాజులు 2వ అధ్యాయములో ఎలీయా మీదనున్న ఆత్మ అభిషేకము రెండంతలుగా ఎలీషా మీద ఉండెను. దాని ఫలితముగా దేవుని యొక్క పరిచర్యను బలమైన అద్భుత సూచనలతోను చేసారు.

ప్రియమైన యవ్వనస్థులారా! ఇది అంత్యకాలము, యేసు యొక్క రెండవ రాకడ కొరకైన సూచనలు అన్ని తీవ్రముగా జరుగుచున్నవి, వీటన్నింటిని మనము చూసి ఇంకా ప్రపంచ కోరికలను, ప్రొద్దుపుచ్చుటలనను వెదకకుండా, ఆ రోజు వచ్చునప్పుడు సిద్ధపాటులేకుండా కనపబడుదుము, అందువలన రోజులు చెడ్డవి గనుక కాలమును ప్రయోజనముకావించుకొనండి. లేచి ప్రకాశించండి! ప్రభువు మిమ్ములను చూసి ఉపయోగించుటకు సిద్ధముగా ఉన్నారు.

“...ద్రవ్యమును వస్త్రములను ఒలీవచెట్ల తోటలను ద్రాక్షతోటలను గొఱ్ఱెలను ఎడ్లను దాసదాసీలను సంపాదించుకొనుటకు ఇది సమయమా?” (2 రాజులు 5:26)

యేసు విడిపించుచున్నాడు

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!


చిత్తూరులో
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

హైదరాబాద్ లో
No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 /
81060 72222 / 73309 72020

తిరుపతి లో
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
Ph: 94889 38305

Timing: 9:00 A.M. to 7:00 P.M.

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్



# COFFEE with పాత్రికేయుడు

# సువార్తను ప్రకటించిన నలుగురు కుష్టరోగులు!

సిరియా రాజైన బెన్హదదు తన సైన్యమంతటిని తీసుకొని వచ్చి షోమ్రోనును ముట్టడివేసియున్న సమయము. అందుచేత సమరయలో గొప్ప క్షామము కలిగెను. ప్రజలు మిక్కిలి ఆకలి, దప్పులతో బాధపడుచు వచ్చారు. "ఘోరమైన ఆకలిచేత కన్న పిల్లలను చంపి తిన్నాము" అని దయ కనికరములేకుండా తల్లులు చెప్పు స్థాయికి క్షామము యొక్క స్థాయికి ఎదిగియున్నింది. ఈ పరిస్థితిలో, పరిశుద్ధ గ్రంథములో పేరు పొందుపరచబడని నలుగురు కుష్ఠరోగులు పట్టణపు గుమ్మమునొద్ద ఉన్నారు. వీరియొక్క తెగింపు కలిగిన చర్యవలన షోమ్రోను మొత్తము క్షామము నుండి విడిపింపబడిన ఈ సమయము 2 రాజులు 7వ అధ్యాయములో వ్రాయబడియున్నది. వీరిని మన యొక్క పాత్రికేయుడు కలుసుకొని వారితో జరిపిన కల్పనా సంభాషణన్కు క్రింద చూద్దాం.

పాత్రికేయుడు: అన్నలారా వందనాలు.

కుష్ఠరోగులు: వందనాలు.

పాత్రికేయుడు: మిమ్మల్ని గురించి వివరమైన సమాచారమును కొంచెము చెప్పండి.

కుష్ఠరోగి 1: మేము ఇశ్రాయేలు దేశములో గల షోమ్రోను నగరమునకు చెందినవారము. మేము కుష్ఠరోగముచేత మిక్కిలి బాధపడే ప్రజల మద్యలో నివసించలేకుండా నగరమునకు బయట నివసించుచు వచ్చాము.

కుష్ఠరోగి 2: మేము అపవిత్రమైనవారము. మేము కుటుంబముతో, పిల్లలతో జీవించినట్లయితే ఇతరులకు కుష్ఠరోగము వచ్చును కాబట్టి రోగమును కనుగొనిన వెంటనే మమ్మల్ని పాళెమునకు బయట వదిలివేస్తారు.

కుష్ఠరోగి 3: మా కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు ఎవరైనా మాకు ఆహారము తీసుకొని వచ్చి సుదూరములో ఉంచి వెళ్లిపోతారు. వారు వెళ్లిన తరువాత పోయి ఆహారమును తీసుకొని తింటాము.

కుష్ఠరోగి 4: వివాహము, పండుగ ఏదైన ఉంటే పాల్గొనకూడదు. మా వల్ల సమాజాన్నికి, కుటుంబమునకు ఎటువంటి ఉపయోగము లేదు. ఎందుకు, మాకే మేము ఉపయోగములేనివారము.

పాత్రికేయుడు: క్షామము కలిగినప్పుడు మీరు మీ ప్రజలు ఎలా ఉన్నారు?


కుష్ఠరోగి 2: అయ్యో ! క్షామము మిక్కిలి గోరమైనది. సాదారణముగా ప్రజలు తిని మిగిలినది మాకు ఒక భాగమును తీసుకొని వచ్చెదరు. కాని, వారికే లేనప్పుడు, మాకు ఆహారమిచ్చుటకు ఎవ్వరులేరు. ఎవరెవరికి దొరికిన ఆహారమును ఎవరికివారే రహస్యముగా తీసుకెళ్లి భోజనము చేసారు.

కుష్ఠరోగి 1: సుఖసంపదలతో ఉన్న మనుష్యులు కూడ అన్నింటిని కోల్పోయి, వారికి లేకపోవడమువలన వారు (Page

No.33) తినే తమ పిల్లలయొక్క మాంసములో, తమ సహోదరునికైనను, తన భార్యకైనను తనకు మిగిలిన దానిలో తన ప్రజలలో ఒక్కడినైనను కొంచెము కూడా ఇవ్వకుండా స్వార్థపరులుగా మారిపోయారు.

పాత్రికేయుడు: ఇటువంటి కఠిణమైన పరిస్థితిలో మానసిక సొమ్మసిల్లుట, శారీరక అలసత్వము, భోజనము చేసి కొద్ది రోజులు అయిన శారీరక బలహీనతతో సిరియాయొక్క సైన్యములో వెళ్లునట్లు ఎలా యుక్తిగా నిర్ణయము తీసుకొన్నారు?

కుష్ఠరోగి 1: ఆకలి దప్పులచేత ఆహారమును వెదకి ఎక్కడికి వెళ్లాలి అని ఆలోచించాము. పట్టణములో ఆహారము లేనందువలన అక్కడకు వెళ్లుటలో ఉపయోగములేదు. ఎక్కడికి వెళ్లకుండా మేము ఉండు స్థలములోనే ఉంటే కూడా ఆకలిచేత మరణించి పోవుట నిశ్చయము, ఆహారము ఉండు స్థలము సిరియా సైన్యము చేతిలోనే, కాబట్టి, వారు మనలను ప్రాణములతోనే ఉంచినట్లయితే బ్రదుకుదుము, చంపివేసినట్లయితే చనిపోవుదుము అని తెగింపుతో నాడు రాత్రి సిరియా యొక్క దండు యొక్క వెలుపలి బాగమునొద్దకు వెళ్ళాము.



పాత్రికేయుడు: సిరియా యొక్క సైన్యములో వెళ్లినప్పుడు ఏమి జరిగింది?

కుష్ఠరోగి 3: మేము భయముతోనే మెల్ల మెల్లగా అడుగులు వేసుకొని ఒక గుడారమునకు వెళ్లాము ఆశ్చర్యముగా లోపల ఎవరు లేరు. తరువాత అక్కడ ఇంకొక గుడారమునకు వెళ్ళి చూసినట్లయితే, ఏ ఒక్క గుడారములోను మనిషి లేడు. మాకు కలిగిన సంతోషమునకు ఆశ్చర్యమునకు హద్దేలేదు.

కుష్ఠరోగి 4: సిరియా వీరుల యొక్క చెవులలో గుఱ్ఱములు, రథములు మరియు గొప్ప సమూహపు ధ్వనిని ప్రభువు వినబడునట్లు చేసెను, వారు తమలో, "హిత్తీయులు మరియు ఐగుప్తీయుల యొక్క రాజుల యొక్క సహకారముతో ఇశ్రాయేలు రాజు మనతో యుద్ధము చేయుటకు వచ్చుచున్నాడు!" అని భయపడి ఆ రోజు సందె చీకటిని తమయొక్క గుడారములను, గుఱ్ఱములు, గాడిదలు అన్నింటిని అలాగే వదిలివేసి తమ ప్రాణములను రక్షించుకొనుటకు పారిపోయిరి.

కుష్ఠరోగి 2: మా కన్నులను మేమే నమ్మలేక పోయాము. వారి గుడారములలో భుజించుటకు విస్తారమైన ఆహర పదార్థములు ఉండెను. మిక్కిలి సంతోషముతో తృప్తిగా భుజించి త్రాగాము. అది మాత్రమే కాదు వెండి బంగారము వస్త్రములు విస్తారముగా పడియుండెను. మా వల్ల సాధ్యమైనంత వరకు సేకరించి వెళ్లి భద్రమైన స్థలములో దాచిపెట్టి ఉంచాము.

పాత్రికేయుడు: తరువాత ఏమి జరిగింది?

కుష్ఠరోగి 2: తరువాత మేము ఆలోచించాము; మనము చేసేది న్యాయముకాదు, నేడు సువార్తను ప్రకటించే రోజు. మనము ఊరుకొననేల, తెల్లవారువరకు ఉండిన యెడల నేరము మనము మనమీద మోపబడును. ఇప్పుడు మనము వెళ్లి రాజుయొక్క ఇంటివారికి దీనిని తెలియజెప్పుదుము అని నిర్ణయించుకున్నాము. దాని ప్రకారముగానే చేసాము, షోమ్రోను అంతట ఉండిన ప్రజలు అందరికి ఆహారము లభించినది. తెల్లవారు జాముకంతా ఆకలి, దప్పులు దాహము అన్ని తొలగి షోమ్రోను మొత్తము సంతోషము నింపబడింది.

పాత్రికేయుడు: శభాష్! ఇంకొకరు అందించే ఆహారముతో జీవించిన మీ ద్వారా నాడు ఘోరమైన క్షామముతో కష్టపడిన ఒక మొత్తము నగరమునకే ఆహారము లభించినది. మీకు మీరే ఉపయోగకరములేదని తలంచుచున్న మీ ద్వారా ఒక నగరము మొత్తమునకు ఆశీర్వాదము. శత్రువుల యొక్క దండుపేటలోనికి తెగించి వెళ్లి, అక్కడ ఆహారము ఉండుటను తెలుసుకొనినప్పుడు మంచి మనస్సుతో, రాత్రికి రాత్రే సువార్తను ప్రకటించిన మీ అసాదారణమైన చర్య మిక్కిలి మెచ్చుకోదగినది. మీరు నేటి యవ్వనస్థులకు చెప్పవలెనని కోరుకొన్నది ఏమి?

కుష్ఠరోగులు: ప్రియమైన తమ్ముడా, చెల్లెలా! మీలో ఉండే మీ యొక్క సామర్థ్యమును మీరు తెలుసుకొనకుండ ఉండవచ్చును. నా ద్వారా ఎవ్వరికి ఉపయోగము లేదు అని తలంచవచ్చును. బలవంతులను సిగ్గుపరచుటకు బలహీనులను తెలుసుకొన్న దేవుడు, ఎవరి ద్వారానైన ఎటువంటి ఎరుగని విషయములైనను చేయును. మీరు చేయవలసినదంతా ఒకటే, సమయము కలిగిన కలుగకపోయినను ధైర్యముతో సువార్తను ప్రకటించవలెను. యేసును ఎరుగకపోవుటవలన పాపము, శాపము, అప్పు, వ్యాధి, ఆకలి దప్పులు వంటి సమస్యలతో ప్రతిరోజు విస్తారమైన జనులు మరణించుచున్నారు. వారికంతా "యేసు" అనబడే సువార్తను ప్రకటించినట్లయితే వారుకూడ సంతోషము ఆనందము కలిగి నిత్యజీవమునకు పాత్రలుగా మారుదురు. చేస్తారా? సెలవుతీసుకుంటున్నాము. ధన్యవాదాలు.

పాత్రికేయుడు: తప్పకుండా మా యవ్వనస్థులు చేస్తారు. ధన్యవాదాలు సోదరులారా!